పదిలో బాలికల హవా

● రాష్ట్రంలో జిల్లాకు 18వ స్థానం

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. జిల్లాలో 27,680 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 22,361 మంది (80.78శాతం) ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో వైఎస్సార్ కడప జిల్లాకు 18వ స్థానం లభించింది. జిల్లాలో పరీక్షలకు 14,278 మంది బాలురు హాజరు కాగా 11,189 మంది (78శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 13,402 మంది పరీక్షలకు హాజరుకాగా 11,172 మంది (83శాతం) ఉత్తీర్ణత సాధించారు.

18,641 మందికి ఫస్ట్ డివిజన్

జిల్లాలో 18,641 మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 9,028, బాలికలు 9,613 మంది ఉన్నారు. ద్వితీయశ్రేణిలో 2,699 మంది ఉత్తీర్ణులు కాగా 1,525 మంది బాలురు, 1,174 మంది బాలికలు ఉన్నారు. అలాగే తృతీయ శ్రేణిలో 1,021 మంది నిలవగా వీరిలో 636 మంది బాలురు, 385 మంది బాలికలు ఉన్నారు.

రెండు పాఠశాలల్లో సున్నా

రెండు పాఠశాలల్లో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. ప్రొద్దుటూరు సిద్ధార్థ హైస్కూల్, ప్రొద్దుటూరు అమృతనగర్ జడ్పీ (తెలుగు) ఉన్నత పాఠశాలలో ఒక్కరు కూడా ఉత్తీర్ణులు కాలేదు.

11 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 11 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత లభించింది. కడప నగరంలో ప్రభుత్వ అంధుల పాఠశాల, నకాష్ ఉర్దూ మున్సిపల్ హైస్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే జమ్మలమడుగు జడ్పీ ఉన్నత పాఠశాల, లింగాల పెద్దకుడాల జడ్పీ పాఠశాల, ముద్దనూరు రాజుల గురవయ్యపల్లె జడ్పీ హైస్కూల్, సిద్దవటం పి.కొత్తపల్లె జడ్పీ హైస్కూల్, వీఎన్‌పల్లె గంగిరెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్, జమ్మలమడుగు బీసీ వెల్ఫేర్ (బాయ్స్), దువ్వూరు కేజీబీవీ, మైదుకూరు కేజీబీవీ, సింహాద్రిపురం కేజీబీవీ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ

పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి పదిమంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి హేమలత పల్లేటి 595 మార్కులు, సిద్దవటం జడ్పీ హైస్కూలు అలికారి పల్లవి 594 మార్కులు సాధించారు. కాశినాయన మోడల్ స్కూల్ బండి రామసాయి విఘ్నేశ్ 593, గంగనపల్లె జడ్పీ హైస్కూల్ నేలం నాగవీర తరుణ్ 593, వేంపల్లె జడ్పీ హైస్కూల్ గంగా జస్వంత్‌రెడ్డి 592, బద్వేల్ జడ్పీ హైస్కూల్ బాయ్స్ దక్షిత 591, జమ్మలమడుగు బీసీ వెల్ఫేర్ బాయ్స్ వెంకట శివసంతోష్ 591, వేముల జడ్పీ హైస్కూల్ జడ కార్తీక్ 590, జమ్మలమడుగు జడ్పీ హైస్కూల్ కొట్టం జువేరియా తహసిన్ 590, పులివెందుల బీసీ వెల్ఫేర్ గర్ల్స్ తనుకుంట తన్మయి 589 మార్కులు సాధించి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో టాపర్స్‌గా నిలిచారు.


సింహాద్రిపురం మండలం రావులకొలను జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లేటి జోషిక (595)ను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కె.అంకన్న, ఎంఈవోలు ఓబులేసు, ప్రభుదాస్ తదితరులు


శ్రవణ్‌కుమార్ (596), ఎర్రగుంట్ల


ఎ.దక్షిత (591), బద్వేలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల


రామ్‌సాయి విఘ్నేశ్ (593), నర్సాపురం మోడల్ స్కూల్


జస్వంత్ రెడ్డి (592), రామిరెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్


నాగవీర తరుణ్ (593), పెండ్లిమర్రి మండలం గంగనపల్లె జడ్పీ హైస్కూల్

యాజమాన్యాల వారీగా ఉత్తీర్ణత

యాజమాన్యం	విద్యార్థులు	ప్రథమ	ద్వితీయ	తృతీయ
ప్రభుత్వ పాఠశాలలు	658	287	98	36
జిల్లా పరిషత్	9,056	4,195	1,248	545
మున్సిపల్ పాఠశాలలు	1,172	802	262	108
మోడల్ స్కూల్స్	219	190	22	7
ఏపీరెసిడెన్షియల్	154	144	7	3
ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్	646	494	114	38
ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు	70	55	12	3
బీసీ వెల్ఫేర్	233	204	26	3
కేజీబీవీలు	533	440	72	21
ఎయిడెడ్ పాఠశాలు	415	278	95	42
ప్రైవేట్ పాఠశాలు	12,510	11,552	743	215

గత ఫలితాలు పరిశీలిస్తే...

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	శాతం	స్థానం
2014-18	35660	34008	95.37	10
2018-19	36536	33943	92.90	11
2019-20	37600	37600	100	-
2020-21	37955	37955	100	-
2021-22	38035	27018	71.03	06
2022-23	27097	21524	79.43	04
2023-24	27729	25538	92.10	03
2024-25	27802	22361	80.43	18

మూడు నుంచి 18వ స్థానానికి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థానం ఒక్కసారిగా అథఃపాతాళంలోకి దిగినట్లయింది. గత ఏడాది 92.10 శాతంతో రాష్ట్రంలో జిల్లాకు మూడవస్థానం లభించగా ఈ ఏడాది 80.43శాతంతో 18స్థానానికి దిగజారిపోయింది.

పది ఫలితాల్లో చైతన్య విద్యార్థుల ప్రభంజనం



టాపర్స్‌తో ఏజీఎం రమణయ్య

సీకేదిన్నె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి ఫలితాల్లో కడప శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఏజీఎం రమణయ్య తెలిపారు. 597 మార్కులతో కె.సాయివర్షిత్ ప్రథమస్థానంలో నిలువగా 596 మార్కులతో హర్షన్‌కార్తికేయ, దయానందరెడ్డి, గాయత్రిదేవి, వంశీ.. 595 మార్కులతో యాఫియా, యశశ్విని ప్రతిభ చూపారన్నారు. 595కు పైగా 13 మంది, 590కి పైగా 102 మంది, 585కి పైగా 217 మంది, 580కి పైగా 343 మంది, 575కు పైగా 463 మంది, 550కి పైగా 977 మంది, 500కు పైగా 1712 మంది మార్కులు సాధించారన్నారు. ఉపాధ్యాయులు పటిష్ఠమైన ప్రణాళికతో ఉత్తమవిద్యకు కావాల్సిన ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు చైతన్య డైరెక్టర్స్ సీమ, నాగేంద్ర సూచనలు, సలహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కడప నారాయణ విద్యార్థుల హవా


టాపర్స్‌ను అభినందిస్తున్న స్కూల్స్ ఏజీఎం శ్రీనివాసులు, కళాశాల డీన్ చంద్రకిషోర్‌రెడ్డి తదితరులు

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23: పదో తరగతి ఫలితాలలో కడప ఎన్జీఓ కాలనీ నారాయణ ఒలంపియాడ్ మరియు సీఓ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఏజీఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్.సుచరిత 596, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ 595, ఎ.నిహారిక 594, వై.జయమధుమిత 593, జి.త్రిపద 592, ఎం.భవ్యశ్రీ 591 మార్కులు సాధించారన్నారు. 590కి పైన జిల్లాలో 28 మంది, 580పైన 121 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. కళాశాల డీన్ హరిచంద్ర కిషోర్‌రెడ్డి, ప్రిన్సిపల్ షరీఫ్, కోఆర్డినేటర్ సంపత్, ఏఓ భార్గవ్‌రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

గౌతమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


శ్రీవాణి 598, శివతేజశ్వరి 595, ప్రశాంతి లాస్య 595

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ ఫలితాల్లో ప్రొద్దుటూరులోని గౌతమ్ హైస్కూలు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పాఠశాల విద్యార్థులు శ్రీవాణి 598 మార్కులు సాధించారు. శివతేజశ్వరి, ప్రశాంతి లాస్య 595 మార్కులు సాధించారు. 590కి పైగా అయిదుగురు విద్యార్థులు, 500పైగా 111 మంది విద్యార్థులు సాధించారని పాఠశాలలో 98.78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ సుధీర్ తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కరస్పాండెంట్, డైరెక్టర్ మునిస్వామినాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా అంతా డ్రోన్లతో పోలీస్ నిఘా : ఎస్పీ

వేంపల్లె / పులివెందుల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా అంతా డ్రోన్ల ద్వారా పోలీస్ నిఘా పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ తెలిపారు. కడప టౌన్‌లో మూడు డ్రోన్లతో నిఘా ఉంచామని, త్వరలో పులివెందులకు మూడు డ్రోన్లు పంపుతామని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ఒక్కో డ్రోన్ అందుబాటులో ఉంచి నిఘా ఉంచుతామన్నారు. వేంపల్లె పోలీస్‌స్టేషన్, పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం రాత్రి ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గంజాయి అదుపునకు ప్రత్యేక దృష్టి సారించామని, మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్‌పై ఎప్పటికప్పుడు దాడులు చేస్తూనే ఉన్నామని అన్నారు. పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎవరైనా గొడవలకు దిగితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పులివెందులలో సిబ్బంది కొరత కారణంగా బ్లూకోల్ట్ ప్రస్తుతం పనిచేయడం లేదన్నారు. మళ్లీ ప్రారంభించాలని అర్బన్ సీఐ చాంద్‌బాషాకు ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ మురళీనాయక్, సీఐ నరసింహులు, ఎస్ఐలు తిరుపాల్‌నాయక్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.


పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

ప్రొద్దుటూరు అభివృద్ధిని పట్టాలెక్కించాలి

● కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరుకు మంచి వ్యాపార వాణిజ్య పట్టణంగా గుర్తింపు ఉందని, త్వరలో కార్పొరేషన్ కాబోయే ఈ పట్టణం అభివృద్ధిని పట్టాలెక్కించే దిశగా అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ సభా భవనంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో కలసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నారు. త్వరలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు పంపుతామన్నారు. గుడ్‌విల్ పద్ధతిలో నిధులు సమీకరించి కూరగాయల మార్కెట్‌ను పూర్తిచేయాలని కమిషనర్ మలికార్జునను ఆదేశించారు. ప్రొద్దుటూరులో లా అండ్ ఆర్డర్ సరిగా పనిచేయడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దొంగలను ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదని పోలీసులను ప్రశ్నించారు. బులియన్ మార్కెట్ ఉండే ప్రొద్దుటూరులో గోల్డ్ వ్యాపారులకు, కార్మికులకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్రం అందించే రాయితీల గురించి వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వందేళ్లకు పైబడి ఉన్న కుటుంబాలు 32 వేలు మాత్రమేనని కానీ గత జగన్ ప్రభుత్వంలో 18వేల ఇళ్లు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. బోగస్‌లు ఏరివేస్తే అర్హులకు న్యాయం చేయవచ్చన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో సాయిశ్రీ, పలు శాఖల అధికారులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, పక్కన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తదితరులు

సివిల్స్‌లో కడప కీర్తి


తల్లిదండ్రులు, భర్తతో కేఎస్ కీర్తిరెడ్డి

కడప సెవెన్ రోడ్స్ ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో పట్టువీడని కృషితో కడప బిడ్డ కేఎస్ కీర్తిరెడ్డి విజయం సాధించారు. కడప కార్పొరేషన్ పరిధిలోని సింగపూర్ సిటీలో నివాసం ఉంటున్న ఈమె సివిల్స్‌లో 316వ ర్యాంకు సాధించారు. ఈమె తల్లి శ్రీకృష్ణ ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో హెచ్‌జీఏగా పనిచేస్తున్నారు. తండ్రి కర్నపు చలమారెడ్డి ఎల్ఐసీలో ఏఓగా పనిచేసి ఇటీవలే రిటైర్ అయ్యారు. వీరికి ఇద్దరు కుమార్తెలు కాగా.. పెద్ద కుమార్తె కీర్తిరెడ్డి పదో తరగతి వరకు కడపలో, ఇంటర్ హైదరాబాద్‌లో తర్వాత బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఈమె భర్త ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్‌లో పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు, భర్త ప్రోత్సాహంతో కీర్తిరెడ్డి సివిల్స్ ప్రయత్నాలు మొదలుపెట్టారు. మొదటి ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. రెండో ప్రయత్నంలో 316వ ర్యాంకు సాధించారు.

ఈ సందర్భంగా కేఎస్ కీర్తిరెడ్డి మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతిరోజు దాదాపు 7 నుంచి 8గంటలు చదివానని తెలిపారు. పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని, పేదలకు అండగా నిలబడతానని అన్నారు.



వేసవి సెలవులు.. కారాదు.. విషాదాంతం

● ఈతకు వెళ్లే చిన్నారులను ఓ కంట కనిపెట్టాలి : ఉపాధ్యాయులు ● ఈతలో మెలకువలు నేర్పించాలి : నిపుణులు

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు అంటే పిల్లలు, యువతకు ఠక్కున గుర్తుకు వచ్చేది స్విమ్మింగ్. ఈతకు వెళ్లాలంటే వారికి ఎక్కడ లేని సరదా. అందునా సూర్యుడు భగభగమండుతున్న కారణంగా వాతావరణం నిప్పుల కుంపటిలా మారుతోంది. ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి, తోటి వారితో సరదాగా గడపడానికి చిన్నారుల దగ్గర నుంచి వృద్ధుల వరకు నీటి వనరుల వద్దకు ఈత కోసం పరుగులు తీస్తుంటారు.

సరదాగా గడపాలన్న ఆతృతలో నీటి వనరుల లోతు, ప్రమాదాలు గుర్తించడం లేదు. ఈత బాగా వస్తే సమస్య లేదు. ఈత రాకపోతేనే ప్రమాదం. సరదాగా కాస్త లోతుగా వెళదామని, సాహసం చేద్దామని అనుకుంటారు. కానీ పొంచి ఉన్న ముప్పును పట్టించుకోరు. దీంతో ప్రతి ఏడాది వేసవి సెలవుల్లో చాలామంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అంతులేని కడుపు కోత, తోటి వారిని జీవితాంతం వెంటాడే విషాద జ్ఞాపకాలు మిగుల్చుతున్నారు. అయితే చిన్నారులు, విద్యార్థులను ఈతకు వెళ్లకుండా ఆపలేని పరిస్థితులు నెలకొన్నాయని, అందుకని వారితో ఈత గురించిన మెలకువలు, పాటించాల్సిన జాగ్రత్తలను చర్చించడం మేలు అని చాలా మంది నిపుణులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు.



పీలేరులోని ఏపీఐఐసీ లేఔట్-2 దగ్గర బావిలో ఈత ఆడుతున్న యువకులు

తల్లిదండ్రులే ఈతకు తీసుకెళ్లడం మేలు

చాలా సందర్భాల్లో పిల్లలు పెద్దవాళ్లకు చెప్పకుండానే ఈతకు వెళ్లిపోతుంటారు.



ప్రమాదం జరిగిన తరువాత బాధపడే బదులు ప్రమాదాలు నివారించుకోవడం మేలు. ఎటువంటి చోట ఈతకు వెళ్లాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి, ఎటువంటి మెలకువలు పాటించాలి అన్న విషయాలను పెద్దవాళ్లు పిల్లలకు నేర్పాలి. పెద్దవాళ్లు తమ పనులను పక్కనపెట్టి వేసవి సెలవుల్లో పిల్లలకు ఈత నేర్పిస్తే వారి ఎదుగదలకూ మంచిది.

- మాధవి, పీలేరు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- బావుల్లో ఈతకు వెళుతుంటే ముందుగా బావి చుట్టూ ఉన్న పైభాగాన్ని గమనించాలి. ముళ్లపొదలు, బావి లోపల విష సర్పాలు ఉండే ప్రమాదం ఉంటుందని గ్రహించాలి.
- బావి లోపల ఇబ్బంది జరిగితే పైకి చేరుకునేందుకు బావి మెట్లు సరిగ్గా ఉన్నాయో లేదో గమనించాలి.
- టైరు, ట్యూబులు, బూరలు, వెదురు కర్రలు, సొరకాయ బూరలు, ఆయిల్ క్యాన్లు, తేలియాడే కర్రలు, స్విమ్మింగ్ ట్యూబులు తదితర వాటిల్లో పిల్లల బరువును బట్టి ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. ఈతకు వాడే సాధనం, కట్టే తాళ్లను కచ్చితంగా ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి.
- అందరూ నీళ్లలో ఉండకుండా కనీసం ముగ్గురైనా బయట ఉండి నీటిలో ఉన్న వారిని నిశితంగా గమనిస్తూ ఉండాలి.
- ఈత నేర్చుకుంటున్న పిల్లల నడుము, భుజాలు పైకి వచ్చేలా పొడవైన తాడు కట్టి గట్టుపై ఉన్న వారికి మరొకరికి తాడు గట్టిగా పట్టుకోమని సూచించాలి.
- ఈత ఆడే సమయంలో నీళ్లలో ఉన్న మరొకరిని పట్టుకోరాదని, ఒకరినొకరు ముంచుకునే ఆటలు ఆడుకోరాదని హెచ్చరించాలి.
- ఈత నేర్చుకునే వారు భయంతో ఇతరుల మెడ గట్టిగా పట్టుకునే ప్రమాదం లేకుండా చూడాలి.
- అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే పిల్లలను బోర్లా పడుకుని వీపుపై గట్టిగా చేతితో కొడుతూ దగ్గు వచ్చేలా చూడాలి. కాసేపటి తరువాత వెల్లకిలా పడుకోబెట్టి తల పక్కకు పెట్టి పొట్టపై ఒత్తుతూ మధ్యలో ఛాతీపై ఒత్తిడి చేయాలి. నీళ్లు తాగించకుండా చేతులు, కాళ్లు రుద్ది శరీరంలో వేడి పుట్టించాలి. గాలి పీల్చుకునే వరకు ప్రయత్నం చేయాలి.
- నైలాన్ దుస్తులు మాత్రమే ధరించి ఈతకు వెళ్లేలా చూడాలి. ఆడపిల్లలు అయితే లోదుస్తులు బిగుతుగా ఉండేలా, పైదుస్తులు వదులుగా ఉండేలా చూడాలి.
- ఈత ఆడి వచ్చిన వెంటనే మంచి నీటితో తప్పనిసరిగా స్నానం చేసేలా చూడాలి. లేకుంటే పలు చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రవాహం ఎక్కువగా ఉండే నీటిలో ఈత నేర్చుకోవడం, ఈత కొట్టడం ప్రమాదకరమని నేర్పాలి.
- పై నుంచి దూకడం వల్ల లోపలున్న రాళ్లు, చెట్లు, తీగలు, బురద ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి తొలిసారి ఈతకు వెళ్లినప్పుడు ఆ ప్రాంతం గురించి తెలిసిన వారి సలహా తీసుకోవాలి. నీళ్లలో రెండుసార్లు కిందికి పైకి రావడం చూస్తే వెంటనే కాపాడాలి.
- ఐదు అడుగుల కంటే ఎక్కువ లోతు ఉన్న నీళ్లలో ఈత ఆడాలంటే పెద్దల సమక్షంలో వెళ్లాలని పిల్లలకు నేర్పాలి.
- పట్టణీకరణ పెరిగిపోయిన నేపథ్యంలో చెరువులు, కుంటల్లో ఉన్న మట్టి కోసం జేసీబీలతో పెద్దపెద్ద గుంతలు తీసేస్తున్నారు. అటువంటి చోటుకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని చెప్పాలి. నీటి వనరుల వద్ద సెల్ఫీలు, సరదా ఫొటోల కోసం ప్రయత్నం చేయరాదని నేర్పాలి.

కొత్త ప్రదేశాల్లోని నీటి వనరుల్లో ఈతకు వెళ్లకూడదు



బాగా తెలిసిన ప్రదేశాలు లేదా ఇతరులు వినియోగించుకుంటున్న బావులు, కుంటల్లోనే ఈతకు వెళ్లాలి. కొత్త ప్రదేశాల్లోకి వెళ్లకూడదు. అందునా పీలేరు పరిసర ప్రాంతాల్లోని అనేక చెరువులు, కుంటల లోతు తెలుసుకోవడం చాలా కష్టం. ఒక మోస్తరుగా ప్రవహించే నదులు, కాలువలు, చిన్న చిన్న కుంటలు, చెక్‌డ్యాంలలో ఈతకు వెళితే ఎటువంటి ప్రమాదాలు బారిన పడకుండా ఉండవచ్చు. సెలవులు కాబట్టి పిల్లలు ఎక్కడకు వెళుతున్నారో పెద్దవాళ్లు గమనిస్తూ ఉండాలి. ఈత బాగా వచ్చే వరకు పెద్దలు విధిగా పర్యవేక్షణ చేయాలి.

- మస్తాన్ సాహెబ్, పీలేరు అగ్నిమాపక అధికారి

నక్కలకుంట ఆక్రమణపై సంయుక్త సర్వే



నక్కలకుంట విస్తీర్ణంపై సర్వే నిర్వహిస్తున్న ఇరిగేషన్ ఏఈఈ, రెవెన్యూ, సర్వే సిబ్బంది, ఆక్రమణకు గురైన కుంటప్రాంతం

మదనపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీలోని నక్కలకుంట ఆక్రమణపై నీటి పారుదలశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. బసినికొండ సర్వేనెంబర్-685లోని నక్కలకుంటను సరిహద్దులోని కొందరు వ్యక్తులు ఆక్రమించి లేఅవుట్ వేసి అమ్మేశారని స్థానికంగా ఉన్న వై.వెంకటరమణనాయుడు నీటిపారుదలశాఖ అధికారులు రెండుసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ డీఈ కె.దయరమణప్రసాద్ సర్వే చేయాలంటూ స్థానిక తహసీల్దార్ ధనంజయులుకు లేఖ రాశారు. దీంతో బుధవారం నీటిపారుదల శాఖ ఏఈ రాజేంద్రప్రసాద్, బసినికొండ వీఆర్వో విజ్ఞాన్, గ్రామ సర్వేయర్ రాందాస్ రోవర్‌తో సర్వే నిర్వహించి సరిహద్దులు గుర్తించారు. సర్వే నెంబర్-703 పార్ట్‌లో పట్టా భూమిని ఇటీవల ప్లాట్లు వేసి విక్రయించారు. ఈ ప్లాట్లకు వెనుకవైపున నక్కలకుంట విస్తరించింది. ప్రైవేటు స్థలాలకు ఆనుకుని ఉన్న నక్కలకుంట ఆక్రమణకు గురైనట్లు సర్వే అధికారులు గుర్తించారు. తూర్పు నుంచి పడమర వైపునకు రోవర్‌తో సర్వే చేసి సరిహద్దులు గుర్తించారు. ఇందులో ప్రైవేటు కంపెనీ షోరూం నిర్మాణం కొంత కుంట పోరంబోకులోకి వచ్చినట్లు గుర్తించారు. మూడు ప్లాట్లకు సంబంధిన స్థలాలు కూడా కుంటలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. మదనపల్లె-పుంగనూరు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూమి విలువైనది కావడంతో వివాదానికి కారణమైంది. ఫిర్యాదుల నేపథ్యంలో ఇదివరకే అక్రమ నిర్మాణాల ప్రహరీలను కూల్చివేయగా, మిగిలిన వాటిపైన తాజాగా సర్వే నిర్వహించారు. అయితే నక్కలకుంట ఏ మేరకు, ఎంత విస్తీర్ణంలో ఆక్రమణకు గురైందో నిర్ణయించి తహసీల్దార్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

రాజీవ్ కాలనీలో కార్డెన్ సెర్చ్



ప్రజలకు సూచనలిస్తున్న సీఐ లక్ష్మన్న

ములకలచెరువు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలోని రాజీవ్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ములకలచెరువు, బి.కొత్తకోట సీఐలు లక్ష్మన్న, జీవన్ గంగాధర్‌బాబు, ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దతిప్పసముద్రం ఎస్‌ఐలు నరసింహుడు, లోకేశ్‌రెడ్డి, హరిహరప్రసాద్ తమ సిబ్బందితో ప్రతి ఇంట్లో ఉదయం 5.30 గంటల సమయంలో సోదాలు చేశారు. 20 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేశారు.

కూలిన కల్వర్టు.. రాకపోకలకు ఇబ్బందులు



కూలిపోయిన కల్వర్టును చూస్తున్న గ్రామస్థులు

ములకలచెరువు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బురకాయలకోట నుంచి బి.కొత్తకోట మండలం గట్టుకు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు బుధవారం తెల్లవారు జామున ఒకపక్క కూలిపోయింది. మిగిలినది పడిపోతే 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. తిమ్మిరెడ్డిగారిపల్లె సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బురకాయలకోట పెద్దచెరువు నుంచి మద్దినాయనిపల్లె చెరువులోకి నీరు వెళ్లే ఏరుపై కల్వర్టు నిర్మించారు. బుధవారం హఠాత్తుగా ఈ కల్వర్టు ఓ వైపు కూలిపోయింది. ఈ మార్గంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బస్సులు, ములకలచెరువుకు టమోటాలు తీసుకొచ్చే వాహనాలు, ఆటోలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. కూలిపోగా మిగిలిన కల్వర్టుపై రాకపోకలు కొనసాగితే అది కూడా కూలిపోవడం ఖాయం. మొత్తం కల్వర్టు కూలిపోతే ఈ మార్గంలోని 13 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి కల్వర్టు పూర్తి స్థాయిలో కూలిపోకముందే మరమ్మతులు చేయాలని కోరారు.

ఐఎస్‌వో సర్టిఫికేషన్ పనులు పరిశీలించిన డీపీవో



పనులను పరిశీలిస్తున్న డీపీవో మస్తాన్

పీలేరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పీలేరు గ్రామ పంచాయతీకి ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం జరుగుతున్న పనులను బుధవారం డీపీవో మస్తాన్ వలీ పరిశీలించారు. ఐఎస్‌వో సర్టిఫికేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన పంచాయతీల్లో పీలేరు కూడా ఒకటి. అందు కోసం గత వారం రోజులుగా పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం వాటిని డీపీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తి చేసి డాక్యుమెంటేషన్ చేసి పంచాతీరాజ్ కమిషనర్‌కు పంపాలని ఈవో గురుమోహన్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు.

పట్టపగలే చోరీ

110 గ్రాముల బంగారం అపహరణ



బీరువాను పగులగొట్టిన దృశ్యం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ పరిధిలోని కాపుపల్లెకు చెందిన గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఇంటిలో బుధవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలతో పాటు నగదును దోచుకెళ్లారు. బాధితుడి వివరాల మేరకు... ఉదయాన్నే సుబ్రహ్మణ్యం ఆయన భార్య నాగమణిలు ఇంటికి తాళాలు వేసి వివిధ రకాల పనులకు వెళ్లిపోయారు. అనంతరం బాధితులు ఇంటికి వచ్చి బీరువాను పరిశీలించగా అందులో ఉన్న 11 తులాల బంగారం నగలు (110 గ్రాములు), రూ.10 వేలు నగదు, రెండు వెండి వస్తువులు కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. అలాగే వేలిముద్రల నిపుణులు పరిశీలించారు.

వేటగాళ్ల ఉచ్చుల కోసం ప్రత్యేక తనిఖీలు : సబ్ డీఎఫ్‌వో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె అటవీ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు రేంజ్‌లలోని అడవుల్లో వేటగాళ్లు వేసే ఉచ్చులను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక సబ్ డీఎఫ్‌వో కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న వేటగాళ్ల ఉచ్చులో చిరుత చిక్కుకుని మృతి చెందడం దురదృష్టకర సంఘటన అన్నారు. నాలుగు రేంజ్‌ల పరిధిలో అడవి లోపల, బయట కుంటలు, వాగుల వద్ద ఉచ్చులు, వేటకు ఉపయోగించే సామగ్రి కోసం వెతుకుతున్నామన్నారు. డిసెంబరు నెలాఖరు నుంచి అడవులకు నిప్పు పెట్టే అవకాశం ఉందని గుర్తించి సబ్ డివిజన్‌లోని 50 గ్రామాల్లో 200 వరకు కళాజాతా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అడవులు తగలబెట్టడం వలన వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వన్యప్రాణులు ఉచ్చులో పడితే వాటిని రక్షించేందుకు తగిన పరికరాలు, వలలు, ట్రాంక్విలైజర్లను మదనపల్లెలో సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వన్యప్రాణులపై దాడులు చేయరాదన్నారు. పొన్నేటిపాళెం వద్ద చిరుత మృతిపై ఇంకా దర్యాప్తు చేస్తున్నామన్నారు. వన్యప్రాణుల దాడుల్లో ఆవులు, దూడలు, మేకలు మృతి చెందితే డిపార్ట్‌మెంట్ తరఫున నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె రేంజర్ జీ.జె.ప్రసాదరావు, డీఆర్‌వో మదనమోహన్, ఎఫ్ఎస్‌వోలు పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడి హేయమైన చర్య

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కశ్మీర్ అందాలను చూసేందుకు దేశంలో పలు ప్రాంతాల నుంచి వెళ్లిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ ఈ దుశ్చర్యపై మంత్రి దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించాలన్నారు. ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం క్షమించరానిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పార్టీల అభిప్రాయాలు కీలకం

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలో ఓటర్ల సవరణ-2025 పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారాలు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు కొన్ని ప్రదేశాల్లో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈవీఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా కలెక్టర్ సమ్మతిస్తూ డీఆర్‌వోకు ఆదేశాలు జారీ చేయడంతో సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఆర్‌వోతో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను సందర్శించారు. సమావేశంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అసభ్యకర మెసేజ్‌లు

● ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

వీరబల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన ఓ విద్యార్థినికి అదే పాఠశాలలో పని చేసే గణిత ఉపాధ్యాయుడు పలు అసభ్యకర మెసేజ్‌లు పంపడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వీరబల్లి పోలీసులు తెలిపారు. ఈ విషయమై డీఈవో, ఎంఈవోతో పాటు వీరబల్లి పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఏఎస్‌ఐ గోపీ, పోలీసులు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంను, పలువురు ఉపాధ్యాయులను విచారించారు. అనంతరం గ్రామానికి వెళ్లి విద్యార్థినితో పాటు వారి తల్లిదండ్రులను కూడా విచారించారు. ఈ మేరకు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై ఎంఈవో కృష్ణయ్యను వివరణ కోరగా సంఘటన జరిగిన విషయం వాస్తవమేనని, ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిపామని, ఉపాధ్యాయుడిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు



రాజంపేటటౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా జి.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన గూడూరు, గుత్తి, పెనుగొండ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీ నేపథ్యంలో రాజంపేట కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాలతో క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువా కప్పి ఆహ్వానించారు.

ఉగ్ర దాడి మృతులకు జనసేన సంతాపం



గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్‌తో ఎమ్మెల్యే శ్రీధర్

రైల్వేకోడూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బుధవారం గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్స్ పట్టుకుని సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము కశ్మీర్ లోని బైసన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం అమానుష చర్య అని తెలిపారు. 28 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దేశాన్ని చీల్చేందుకు ఉగ్రవాదులు చేపట్టిన ఈ చర్యను గొంతుతో వ్యతిరేకించాలని, అమాయకుల పై జరిగిన ఉగ్రదాడి మన దేశ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూలపల్లెలో చిరుత సంచారం



మూలపల్లె రహదారిలో సంచరిస్తున్న చిరుత

సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : సిద్దవటం మండలంలోని మూలపల్లె గ్రామ సమీపాన కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి కనుమలోపల్లె బీట్‌లో చిరుతపులి, చిరుత కూనలు సంచరించాయి. మంగళవారం రాత్రి చిరుత పులి, రెండు చిరుత కూనలు మూలపల్లె-సిద్దవటం రోడ్డులో సంచరిస్తూ గ్రామ సమీపాన ఉన్న కొట్టేటి పద్మావతమ్మ మామిడి తోటలోకి వెళుతుండగా హెచ్‌పీసీఎల్ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న లయన్ వాకర్‌లు బి.ఎల్లయ్య, విష్ణు మాచుపల్లె గ్రామం నుంచి బొలెరో వాహనంలో వస్తుండగా వాటిని తమ మొబైల్‌లో చిత్రీకరించారు. విషయం తెలుసుకున్న కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, అటవీశాఖ సిబ్బంది పాదముద్రల గుర్తింపు కోసం మామిడి తోటలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రాత్రివేళల్లో జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో చాటింపు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనదారులు రాత్రివేళల్లో జాగ్రత్తలు వహించి వెళ్లాలని, వేసవి కాలం దృష్ట్యా అటవీ ప్రాంతం నుంచి చిరుత పులులు తాగునీటి కోసం వచ్చి ఉంటాయని ఆయన అన్నారు. చిరుతపులి సంచారం గురించి తెలిసిన సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొన్ని రోజుల కిందట రాజశేఖర్‌యాదవ్ అనే వ్యక్తికి చెందిన మేక కనపడకపోవడంతో గ్రామం చుట్టుపక్కల గాలింపు చేపట్టగా గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో చిరుత దాడిలో మృతి చెందినట్లు గ్రామస్థులు గుర్తించారు.

ఐసీడీఎస్ 'కుక్కర్ల' అవినీతి కేసులో

దోషులుగా ఐదుగురు సీడీపీవోలు

- చర్యల కోసం ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- ఒక ఏసీడీపీవో విషయంలో సందిగ్ధత

కలికిరి/కడప ఎన్టీఆర్‌సర్కిల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో జరిగిన కుక్కర్ల కొనుగోలులో జరిగిన భారీ అవినీతికి సంబంధించిన కేసులో పదేళ్ల తరువాత ఎట్టకేలకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అప్పటి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ కడప జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టరుతో సహా ఐదుగురు సీడీపీవోలను దోషులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం కోసం 2015లో జరిగిన కుక్కర్ల కొనుగోలు వ్యవహారంలో మొత్తం రూ.73 లక్షల 94 వేల 369 అవినీతి జరిగిందని విచారణలో తేలింది. అప్పటి కడప ఉమ్మడి జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరుగా పనిచేసిన కె.లీలావతి ప్రధాన సూత్రధారిగా తేలింది. అయితే విచారణ జరుగుతున్న దశలోనే ఆమె నాగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2019 జూలై 24న మరణించింది. దీంతో ఆమె పైన కేసును ముగించారు. అయితే ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని ఆమెకు రావలసిన పరిహారాల నుంచి ఖజానాకు చెల్లించే విధంగా ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 2015లో ప్రిస్టెజీ ప్రెజర్ కుక్కర్లను పంపిణీ చేసేందుకు ఆ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనువుగా కడప ఎంఅండ్‌ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొద్దుటూరు ఎం.ఎస్.ఎంటర్‌ప్రైజెస్‌లకు ఆర్డరు పెట్టారు. కుక్కర్ల కోసం రెండు సంస్థలకు పీడీ ముందస్తుగా బిల్లులు చెల్లించేశారు. మొత్తం చెల్లింపులు పూర్తయి తొమ్మిది నెలలు గడిచినా ప్రొద్దుటూరు సంస్థ నుంచి రావలసిన కుక్కర్లు అందకపోయినా పీడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇక కడప సంస్థ నిబంధనల ప్రకారం ప్రిస్టేజీ బ్రాండు కుక్కర్లు సప్లై చేయకపోయినా పట్టించుకోలేదు. మరో వైపు కుక్కర్ల సరఫరా జరిగినట్లు ఆమె ధృవీకరించేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పి.నిర్మల అనే మహిళ ఏపీ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టరు, మరో విచారణాధికారి జరిపిన విచారణలో అవినీతి జరిగిన విషయం తేలింది. మొత్తం దాదాపు రూ.74 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. పీడీ కె.లీలావతితో పాటు అప్పటి కడప ఐసీడీఎస్ సీడీపీవో వి.అరుణకుమారి, కమలాపురం ఏసీడీపీవో శ్రీమాతమ్మ, లక్కిరెడ్డిపల్లె సీడీపీవో రమాదేవి, రాయచోటి సీడీపీవో పి.భారతి, సిద్దవటం సీడీపీవో పి.నిర్మలను దోషులుగా తేల్చారు. ప్రస్తుతం సీడీపీవోలుగా పనిచేస్తున్న వి.అరుణకుమారి (కడప), పి.రమాదేవి (లక్కిరెడ్డిపల్లె), పి.నిర్మల (సిద్దవటం)పై చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరును ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో ప్రెజర్ కుక్కర్ల కొనుగోలు అనంతరం మిగిలిన సొమ్మును ప్రభుత్వానికి నిర్దిష్ట సమయంలో తిరిగి చెల్లించని పి.నిర్మలపై ఉన్న మరో అభియోగంలో విడిగా మరో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ వ్యవహారంపై జరిగిన విచారణలో దోషిగా తేలిన మరో రాయచోటి ఏసీడీపీవో శ్రీమాతమ్మపై ఏ చర్య తీసుకోవాలనే విషయంలో మాత్రం ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు, ప్రత్యేక ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



వల్లూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను బుధవారం పుష్పగిరి వైద్యనాథేశ్వరాలయంలో ఏసీ మల్లికార్జున, చైర్మన్ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 25 నుంచి మే 4 వరకు బ్రహ్మోత్సవాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 29న మంగళవారం చందనోత్సవం, 30న బుధవారం గరుడసేవ, మే 1న శ్రీరాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ, శ్రీకామాక్షి సమేత వైద్యనాథేశ్వర కళ్యాణ మహోత్సవం, మే 2న శుక్రవారం రథోత్సవం ఉంటుం దన్నారు. అలాగే చివరి రోజు 4న ఆదివారం చక్రస్నానం, పుష్పయాగం ఉంటుందని తెలిపారు. 30న ఒల్డ్ కేటగిరి ఎడ్లతో బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ఎస్ఐ పెద్ద ఓబన్న, ఆధ్యాత్మిక వేత్త రామచంద్రారెడ్డి, ఆదినిమ్మాయపల్లె మాజీ ఉప సర్పంచ్ రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

దువ్వూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): దొంగతనాల నియంత్రణకు రోడ్డుమీద అంగళ్లు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ వినోద్‌కుమార్ సూచించారు. దువ్వూరు గ్రామ పరిధిలోని రహదారిలో అంగళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. దొంగతనాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు ప్రముఖపాత్ర వహిస్తాయని, ముందుగానే జాగ్రత్తగా ఉంటే ఎంతో మేలు కలుగుతుందన్నారు.

పది ఫలితాల్లో గురుకుల విద్యాపీఠ్ ప్రభంజనం



టాపర్స్‌ను అభినందిస్తున్న గురుకుల్ పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్.చంద్రకళ 595, హలీమా ఫాతిమ 594, ఎ.మనోగ్న 590, ఎ.దీపికారెడ్డి 590, ఇ.నేహారెడ్డి 588, సుభాన్‌బీ 587, ఖ్యాతి శ్రీస్వాతి మైత్రి 584, వెంకటసాయి 584 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఏ.వీరకుమారి, సీఈవో ఏఎల్ వివేకానంద, బి.పల్లవి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.

ప్రతిభ చాటిన బాల వికాస్ విద్యార్థులు





కడప ఎర్రముక్కపల్లె బాలవికాస్ హైస్కూల్లో విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ సాధించారని పాఠశాల డైరెక్టర్ గంగయ్య, కరస్పాండెంట్ తెలిపారు. ఎస్.గౌసియ 594, ఎం.వీణ సహన 593, ఆర్.రిహానహ్రాష్ట, టి.ప్రదీప్ కుమార్, కె.సుదీప్తి, ఈ.లాస్య వీరు నలుగురు 592, ఎన్.గీతక 591 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.

పవన్ విద్యార్థుల ప్రభంజనం



ఎం.స్రవంతి, టి.స్నేహలత, ఎస్.మల్లిక్ బాషా

కడపలో నగరంలోని అక్కాయపల్లె పవన్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జోగి రామిరెడ్డి తెలిపారు. ఎం.స్రవంతి 596 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. టి.స్నేహలత 594, ఎస్.మల్లిక్ బాషా 588 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

సత్తా చాటిన సాయిబాబా విద్యార్థులు



స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థి, విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల వైస్ చైర్మన్ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి

కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ సమీపంలోని సాయిబాబా హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల వైస్ చైర్మన్ ఎంవీ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కె.ధనుంజయ ఆచారి 595 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. గరుణ రిషిత 586, షేక్ ఫరహాన 586, నికిత 585, 500 మార్కులకు పైగా 29 మంది, 500పైగా 80 మంది మార్కులు సాధించినట్లు తెలిపారు.

వేంపల్లె చైతన్య విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న వేంపల్లె చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వేంపల్లె చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆ పాఠశాలలో చదివిన సాయినాథ్ పాఠశాలలో 597 మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే గురుభావన 595 మార్కులు, బీవీ ఉదయ్‌అర్జున్, ఎం.శరత్ శివలు 592 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిలు అభినందించి మిఠాయిలను తినిపించారు. 97 మార్కులతో ప్రతిభ చూపిన సాయినాథ్ ఏరోనాటికల్ ఇంజనీర్ కావడమే లక్ష్యమని తెలిపారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

చెన్నూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే డీఎస్సీ ఉచిత కోచింగ్‌ను అభ్యర్థులు వినియోగించుకోవాలని ఎంఈవో-1గంగిరెడ్డి, ఎంఈవో-2 సునీత, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజాలు తెలిపారు. మండల విద్యాకేంద్రంలో బుధవారం ఉచిత కోచింగ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీని బోధించడంలో సుదీర్ఘ అనుభవం ఉన్న తెలుగు రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులతో ఈ కోచింగ్ ఏర్పాటు చేశాన్నారు. ఉపాధ్యాయ పోస్టులు సాధించాలన్న తపన ఉన్న అభ్యర్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ పొందుతున్నారని.. ఆ అవసరం లేకుండానే యూటీఎఫ్ భవన్‌లో ఈ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9440384701, 9885125056 నెంబ ర్లను సంప్రదించి తమ పేర్లు రిజిస్టరు చేసుకోవాలని కోరారు.

26న బీచ్ కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

కడప స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బీచ్ కబడ్డీ పురుషుల, మహిళల క్రీడాకారుల ఉమ్మడి కడప జిల్లా ఎంపికల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరచి ఎంపికైన వారు కాకినాడలో మే 2, 3, 4, తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలలో గల బీచ్ కబడ్డీ క్రీడాకారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9949304160, 9133480661 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ వర్కింగ్ సెక్రటరీ టి.శ్రీవాణి, ట్రెజరర్ సి.కొండయ్య పాల్గొన్నారు.

పరీక్షలకు శనగ విత్తనాల సేకరణ

ప్రొద్దుటూరు రూరల్ , ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్కోప్ సర్టిఫికెట్ల జారీ నిమిత్తం సేకరించిన శనగ విత్తనాలను ల్యాబ్‌కు పంపి వాటిల్లో ఎలాంటి రసాయనాలు లేవని ధ్రువీకరించిన తర్వాత రైతులకు స్కోప్ సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథార్టీ జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆకుల వంశీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ ద్వారా రిజిస్టర్ అయిన శనగ పంటకు సంబంధించిన ఇండ్‌గ్యాప్ పొలంబడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల సేకరణను చేపట్టారు. ఏవో శివశంకర్ మాట్లాడుతూ రైతులు స్కోప్ సర్టిఫికెట్ పొందిన తర్వాత తమ ఉత్పత్తులకు అధిక ధర లభించే మార్కెటింగ్ అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రింటర్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, ప్రొద్దుటూరు ఎఫ్‌టీవో సీఈవో పవన్‌కుమార్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

100 మూటల రేషన్ బియ్యం సీజ్

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అక్రమంగా స్టాక్ ఉంచిన 100 మూటల రేషన్ బియ్యాన్ని సీఎస్‌డీటీ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. పేర్లశివారెడ్డి వీధిలోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యాన్ని మంగళవారం రాత్రి అధికారులు సీజ్ చేశారు. అయితే పూర్తి సమాచారం తెలియక పోవడంతో బుధవారం విచారించారు. మైదుకూరుకు చెందిన కొత్తపల్లె వీరకుమార్ ఈ బియ్యాన్ని స్టాక్ ఉంచినట్లు తెలియడంతో అతనిపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని గోడౌన్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. కాగా, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎర్రగుంట్ల అడ్డాగా మారి పోయిందనే ఆరోపణలు జోరుగా వినిపి స్తున్నాయి.

డబ్బులు తీసుకొని మోసం... కేసు నమోదు

కొండాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకయ్యకాలువ గ్రామానికి చెందిన అభ్యుదయ హ్యూమన్‌రైట్స్ నాయకురాలు రామంజనమ్మ డబ్బులు తీసుకొని మోసం చేశారని కొండాపురం గ్రామానికి చెందిన ట్రైబల్ ఫెడరేషన్ నాయకురాలు డేరాజ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టుచీరలు తక్కువ ధరకు ఇప్పిస్తానని 8నెలల కిందట రెండు విడతలగా రూ.లక్ష తీసుకున్నట్లు జ్యోతి తెలిపారు. చీరలు ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా రామాంజనమ్మ, ఆమె కుమారుడు అరుణ్‌కు మార్తమ మీదనే లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అత్యాచారం, హత్య కేసులో జీవిత ఖైదు



జీవిత ఖైదు శిక్ష పడ్డ నరసింహులు

కడప రూరల్/ సిద్దవటం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం పీఎస్ పరిధిలో 2022 సంవత్సరంలో మతిస్థిమితం లేని ఓ మహిళపై అత్యాచారం చేసి.. ఆపై హత్యకు పాల్పడిన కేసులో నరసింహులు (50) అనే నిందితుడికి జీవితఖైదు శిక్షతో పాటు రూ.1,00,000లను జరిమానా విధిస్తూ కడప 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జీఎస్ రమేష్‌కుమార్ తీర్పును వెలువరించారు. కడప నగరం చలమారెడ్డిపల్లె లోని సాయినగర్‌కు చెందిన కిన్నెర ఉమామహేశ్వరి మతిస్థిమితం సరిగాలేక మాచుపల్లె గ్రామంలోని ఎల్లమ్మ గుడి ముందు పడుకొని ఉండగా.. పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన భిక్షాటన చేసుకుంటున్న నరసింహులు ఆమెను కత్తితో గాయపరిచి బలవంతంగా శారీరకంగా అనుభవించి హత్య చేశాడు. ఈమేరకు సిద్దవటం పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. సాక్షులను సకాలలో కోర్టు ఎదుట హాజరు పరచా రు. ఈమేరకు అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాస్మిన్ కోర్టులో సాక్షధారాలతో వాదనలు వినిపించి నేరం రుజువుచేయడంతో జడ్జి పై తీర్పును వెలువరించారు. నేరస్తుడికి శిక్షణ పడేలా సాక్ష్యాధారాలతో నేర నిరూపణలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

కడప ఓంశాంతినగర్‌లో చోరీ

- 9 తులాల బంగారు నగలు అపహరణ

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఓంశాంతినగర్‌లోని న్యాయవాది ఇంట్లో దొంగలు పడి బంగారు నగలు దోచుకెళ్లారు. చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ వివరాల మేరకు... ఓంశాంతినగర్‌లో నివాసం ఉంటున్న నీలిమ కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తోంది. రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగిలిపోయి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న తొమ్మిది తులాల బంగారు నగలను అపహరించినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. క్లూస్ టీంతో దొంగల వేలిముద్రలు సేకరించినట్లు తెలిపారు. అలాగే పక్కీరుపల్లెలో నివాసం ఉంటున్న హరినాథరెడ్డి ఉదయం భార్యతో కలిసి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈ లోపు బీరువాలో ఉన్న 9 తులాల బంగారు నగలు అపహరించినట్లు ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

10 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

జమ్మలమడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులోని కోవెలకుంట్ల రోడ్డులో బుధవారం సాయంత్రం పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. రాబడిన సమాచారం మేరకు అర్బన్ సీఐతోపాటు ఎస్ఐ రామకృష్ణ, వారి సిబ్బంది జూద గృహం వద్దకు వెళ్లి పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.27 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్

కడప క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించా రు. తనిఖీల్లో రికార్డులు లేని 57 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, వాహనం స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీసు శాఖకు అందించాలని సూచించారు.

ప్రజలకు బాధ్యతగా సేవలందించాలి : ఎమ్మెల్యే వరద



మండల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరద

రాజుపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ సభాభవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, రేషన్ తదితరవాటిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశానికి అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. హాజరు కాని అధికారుల బాధ్యతారాహిత్యం ఇట్టే తెలుస్తోందని, వారిపై కలెక్టరు ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పథకం కింద గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సూచించారు. రాజుపాలెంను కరువు మండలంగా ప్రకటించాలని, ఎక్కువశాతం మెట్టుపొలంలో పంటలు నష్టపోయినట్లు ఎంపీటీసీలు, సర్పంచ్ కోరారు, దీనిపై తీర్మానం చేసి లెటరు ఇస్తే. కలెక్టరుకు అందించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి. జడ్పీటీసీ అంజనీకుమారి, ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టెండరు ప్రకటన

జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయం, కడప.

ఉత్తర్వు ఆర్.సి.నెం.ఎ7/2865/2024 తేది : 23.04.2025

జిల్లా ప్రజాపరిషత్, కడప కార్యాలయ ఆవరణములో (రైతు బజార్ ఎదురుగా) వున్న జిల్లా ప్రజా పరిషత్ దుకాణ సముదాయములోని గ్రౌండ్ ఫ్లోర్‌నందలి 12 రూములు, మొదటి అంతస్తు లోని 6 రూములు కలిపి మొత్తము 18 రూములు మరియు ఖాళీ స్థలంనందు వ్యాపారము చేసుకొనుటకుగాను ఆసక్తిగల ఏజన్సీలు / సంస్థలు / వ్యక్తుల నుండి టెండరు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1) దరఖాస్తు ఫారములు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయములోని అకౌంట్స్ విభాగము నందు **తేది : 24-04-2025 నుండి తేది : 08-05-2025 వరకు** కార్యాలయ పని దినములలో ఉ. గం. 10.30ల నుండి సా.గం. 05.00ల వరకు రూ. 2006/-ల రుసుము చెల్లించి పొందగలరు.

2) పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను సీల్డ్ కవర్లో ఉంచి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీల్డ్ టెండరు బాక్సు లోపల **తేది: 09-05-2025న ఉ.గం.10.30ల నుండి మ.గం. 02.00ల లోపు** వేయవలెను.


3) **తేది : 09-05-2025న మధ్యాహ్నము 3.00 గంటలకు** టెండరు దారుల సమక్షములో టెండరు బాక్సు తెరువబడును.

4) ఇతర వివరముల కొరకు పరిపాలనాధికారి, అకౌంట్స్ విభాగము, జిల్లా ప్రజా పరిషత్, కడప వారిని సంప్రదించగలరు.

కనీస అద్దె/ ధరావత్తు వివరములు

	రూము నెంబరు	కొలతలు	కనీస అద్దె మొత్తము (18% GST అదనం)	ధరావత్తు మొత్తము	అగ్రిమెంటు కాల పరిమితి
క్రింది అంతస్థు	1&2	పొడవు: 25.75 అడుగులు వెడల్పు: 14.75 అడుగులు మొత్తము గది విస్తీర్ణం : 379.81 అడుగులు	25000	200000	3 సం.
క్రింది అంతస్థు	3&4		22000	200000	3 సం.
క్రింది అంతస్థు	5&6		20000	200000	3 సం.
క్రింది అంతస్థు	7 నుంచి 12		18000	200000	3 సం.
మొదటి అంతస్థు	1 నుంచి 6		15000	150000	3 సం.
ఖాళీ స్థలం			10000	50000	1/2 సం.

ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా ప్రజా పరిషత్తు, వై.యస్.ఆర్.జిల్లా



వార్డెన్, స్వీపర్ కావలెను
కడపలో ఏంజెల్స్ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు వార్డెన్, స్వీపర్ కావలెను. ఉచితరూం, భోజనం కలదు. కడప లోకల్ వారికి ప్రాధాన్యత సెల్ : 91331 17715
Ajc-233728

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్ : 90105 01122.
Ajc-233686

CHANGE OF NAME
SATRI PRASAD, S/o SATRI SALMUN, RANK NAIK, ARMY No14239840 W, D.No.1/1142, YV COLONY, JAMMALAMADUGU (VI, POTEH). YSR KADAPA (DT) 516434. MY ARMY RECORD WIFE NAME MENTION AS LUCIRATNAVALLI INSTEAD OF SATRI LUCI RARNAVALLI. VIDE AFFIDAVIT DATED 21/04/20 25. BEFORE THE NOTARY-PUBLIC (GOVT OF A P).
AJC-233767

ముస్లిం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. సెల్ : **87908 44959.** (2వ సంబంధాలు కలవు)
AJL-236375

CHANGE OF NAME
I SHAIK GHOUSE PEER (OLD NAME) D.NO. 9/196, GARUGU VEEDHI , VEMPALLI (V&M), YSR DIST, AP.HERE CHANGE MY NAME AS SHAIK PALAGIRI GHOUSE PEER (NEW NAME) S/O SHAIK PALAGIRI DASTAGIRI SAB. HENCEFORTH I MAY BE CALLED AS SHAIK PALAGIRI GHOUSE PEER.
AJC-000

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును. (రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:**7382114647.**
AJA- 237514

CHANGE OF NAME
I SHAIK MABU CHAN (OLDNAME) D.NO. 9/196, GARUGU VEEDHI, VEMPALLI (V&M), YSR DIST, AP. HERE CHANGE MY NAME AS SHAIK PALAGIRI MAHABOOB CHAN(NEW NAME) W/O SHAIK PALAGIRI GHOUSE PEER . HENCEFORTH I MAY BE CALLED AS SHAIK PALAGIRI MAHABOOB CHAN.
AJC-000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



వేంపల్లెలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న హిందువులు, పార్టీల నాయకులు

వేంపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మీరు హిందువులా అని పేరు అడిగి మరీ కాశ్మీర్‌లోయలో హిందువులను చంపిన ఉగ్ర ఉన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూవులు డిమాండ్ చేశారు. వేంపల్లెలో బుధవారం రాత్రి ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జనసేన పులివెందుల సమన్వయకర్త హరీష్ పిలుపుతో వివిధ పార్టీల నాయకులు, హిందువులు స్థానిక బస్టాండ్ నుంచి నాలుగురోడ్ల కూడల వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మునిరెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ కొండయ్య, లక్ష్మీరెడ్డి, రామచంద్రారెడ్డి, కుమ్మరాంపల్లె భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

'పహల్గామ్ ఉగ్రదాడి దారుణం'

కడప,కలెక్టరేట్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూకాశ్మీర్లో పహల్గామ్ వద్ద జరిగిన ఘోర ఉగ్రవాద దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం దారుణమని, ఈసంఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందనిజిల్లా కాంగ్రెస్ అధ్య క్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. బుధ వారం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సిరాజుద్దీన్, ప్రసాద్ గౌడ్, అశోక్ రెడ్డి, సంజయ్ కాంత, ముబారక్ బాషా, నీలం, హమీద్, విజయ, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రదాడి దారుణం

కడప ఎర్రముక్కపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్ర జ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లోని అనంత నాగ్ జిల్లా పహల్గాం సమీపంలో పర్యాట కులపై ఉగ్రవాద ముష్కరుల దాడి దారుణ మని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలి శెట్టి హరిప్రసాద్ అభిప్రాయపడ్డారు. బుధవారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.ప్రతాప రెడ్డి, టీడీపీ నేతలు గంధంప్రసాద్, సన్నిదానం సాయి తదితరులుపాల్గొన్నారు.

ఉగ్రదాడులపై కఠిన చర్యలు తీసుకోవాలి

కడప సెవెన్ రోడ్స్ ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కాశ్మీర్‌లో జరిగిన ఘటనలో ఉగ్రవాదులను ఉరితీయలంటూ జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ పటాన్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు అమానుల్లా షేక్, సయ్యద్ సమీ, ఖాదర్ మహబూబ్ బాష, వెంకటరమణ పాల్గొన్నారు. ఉగ్ర వాద దాడిని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి



7 రోడ్ల కూడలిలో ముస్లిం మహిళలు

కడప మారుతీనగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కితీసుకోవాలని హెల్పింగ్ ఉమెన్ ఆప్‌కి ఆవాజ్ జిల్లా కన్వీనర్ రిజ్వానా, రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తస్లీమ్, సీపీఐ జిల్లా కమిటీ మహిళా సభ్యురాలు భాగ్యమ్మ తెల్పి చెప్పారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా, వక్ఫ్ పరిరక్షణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కడప నగర పురవీధులలో భారీగా ముస్లిం మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగర అల్మాస్‌పేట సర్కిల్ నుంచి ప్రారంభమై మట్టిపెద్దపులి వీధి, రెండవ గాంధీబొమ్మ, వన్‌టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్, మీదుగా 7 రోడ్ల కూడలి వరకూ సాగింది. ర్యాలీ అనంతరం 7 రోడ్ల కూడలి సభనుద్దేశించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు మదరసా మహిళా ప్రతినిధులు వక్ఫ్ పరిరక్షణ కమిటీ జేఏసీ నాయకులు సలావుద్దీన్, అహ్మద్ బాబు బాయ్, నాయకులు మౌలానా జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

'పది' పరీక్షల్లో మెరిసిన విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో రావులకొలను జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జోషికకు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం



జోషిక(595), లోహిత(580)



జాహ్నవి (574), భానుప్రకాష్ (571)



ఎ.బిందులత(579), ఎ.భవిత(576)



జగదీష్(580), నస్రీన్(569)



సి.వర్షిణి (567), మహబూబ్(563)

సింహాద్రిపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఈ రోజు వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితా ల్లో మండలంలోని రావులకొలను జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పల్లేటి జోషిక 595 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు కె. అంకన్న తెలిపారు. సుంకేసుల గ్రామానికి చెందిన విద్యార్థి జోషిక తల్లిదండ్రులు పల్లేటి హరినా థరెడ్డి హేమలత దంపతులు వ్యవసాయ దారులు. విజేతగా నిలిచిన జోషికను డీఈవో షంషుద్దీన్, ఎంపీడీఓ కృష్ణమూర్తి ఫోన్ ద్వారా అభినందించారు. మండల విద్యాధికారులు ఓబులేసు, ప్రభుదాస్ విద్యార్థిని ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం కేక్ కట్‌చేసి జోషిక ఇంట్లో సంబరాలు జరుపుకున్నారు. హిమకుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. హాసిక 588 మార్కులు సాధించి మండల తృతీయ స్థానంలో నిలిచింది. మండలంలో పది పాఠశాలల్లో కేవలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.

చెన్నూరు..: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో చెన్నూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. మండలంలోని చిన్నమాచుపల్లె ఉన్నత పాఠశాల లో జాహ్నవి అనే విద్యార్థిని 600కు గాను 574 మార్కులు, చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సి.వర్షిణి 567, కొండపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.దివ్యశ్రీ 520 మార్కులు సాధించారు.

వల్లూరు..: పదో తరగతి పరీక్షల్లో 2024-25కు సంబంధించి వల్లూరు మండలంలో బాలికలదే హవా సాగిందని ఎంఈవోలు లిల్లెమ్మ, విజయారెడ్డి తెలిపారు. జడ్పీ హైస్కూలు వల్లూరు 43 మంది హాజరు కాగా 21మంది పాసై 22 మంది ఫెయిల్ అయ్యారని, జడ్పీహెచ్ఎస్ గంగాయపల్లె 39 మంది హాజరు కాగా 14 మంది పాసై 25 మంది ఫెయిల్, జడ్పీహెచ్ఎస్ పెద్దపుత్త 11 మందికిగాను ముగ్గురు పాసయ్యారని, 8 మంది ఫెయిల్, కేజీబీవీ వల్లూరు 40 మందికి గాను 30 మంది పాస్, 10 మంది ఫెయిల్ అయ్యారన్నారను. ఏపీ మాడల్ స్కూలు 89 మందికి గాను 79 మంది పాస్,10మంది ఫెయిలయ్యారన్నారు.

కమలాపురం రూరల్..: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మహబూబ్ 600కు 563 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అలాగే నల్లింగాయపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మహిత 560 మార్కులు సాధించి రెండోస్థానంలో నిలిచింది. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ప్రీతి 552 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. దీంతోఎంఈవో బేబీ సువాసిని విద్యార్థులను అభినందించారు.

సీకేదిన్నె..: చింతకొమ్మదిన్నె మండల టాపర్‌గా అంగడివీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భానుప్రకాష్ 571 మార్కులు సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి విద్యార్థినిని వారి తల్లిదండ్రులు నాగరాజు, పార్వతిను అభినందించారు. జిల్లాపరిషత్ హైస్కూళ్ల జె.కొత్తపల్లెలో సురేష్ 563, సీకేదిన్నెలో దీపిక, సతిహ 555, నాగిరెడ్డిపల్లెలో అఖిల 552, కొలుములపల్లెలో ముబారక్ 536, అంగడివీధి ఉర్దూ సమీహాన్ 508 మార్కులు సాధించడంతో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

పులివెందుల రూరల్..: పదో తరగతి పరీక్ష ఫలితాల లో పులివెందుల ప్రభుత్వ పాఠశాలలు 68శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. పులివెందుల పరిధిలో 568 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 375 మంది ఉత్తీర్ణత సాధించారు. నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎ.లోహిత 580 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచింది. అలాగే జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని ఎ.బిందులత 579 మార్కులు సాధించి మండలం సెకండ్‌గా నిలిచింది. అలాగే అలాగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాల (బాయ్స్)లో 55కి గాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 36 మందికి గాను 30 మంది ఉత్తీర్ణత సాధించారు.అలాగే తొండూరు ఎంజేపీ బీడబ్ల్యూ 76 మంది విద్యార్థినిలకు గాను 69 మంది ఉత్తీర్ణత సాధించారు. తొండూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన అట్ల భవిత 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

చక్రాయపేట..: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలలో 71.8శాతం ఉత్తీర్ణతగా నమోదైంది. జడ్పీ హైస్కూల్ చిలేకాంపల్లె 60శాతం, మహదేవపల్లె 75శాతం, సురభి 76.3శాతం, చక్రాయపేట 64.7శాతం ఉత్తీర్ణత శాతంగా నమోదైంది. అలాగే గండి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ 73.68శాతం, చక్రాయపేట కేజీబీవీ 64.5శాతంగా ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండల టాపర్‌గా సురభి జడ్పీ హైస్కూల్‌లో 580మార్కులతో శివశ్రీ నిలవగా ఇదే పాఠశాల నుంచి లోహిత 578, జశ్వంత్ 577 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

పెండ్లిమర్రి..: మండలంలోని గంగనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నాగ వీర తరుణ్ 593 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈవో సుజాత తెలిపారు. ఇక మండలంలోని ఎగువపల్లె పాఠశాలలో 67 శాతం,గంగనపల్లె పాఠశాలలో 77 శాతం,వెల్లటూరు పాఠశాలలో 76 శాతం, కేజీబీవీలో 87 శాతం,ఇసుకపల్లె పాఠశాలలో 76 శాతం, పెండ్లిమర్రి పాఠశాలలో 61 శాతం,చౌటపల్లె పాఠశాలలో 87 శాతం, జీసీపల్లె పాఠశాలలో 75శాతం ఫలితాలు సాధించారని తెలిపారు,

కడప ఎన్టీఆర్ సర్కిల్..: పదో తరగతి ఫలితాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులు ప్రతిభను చాటారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 344 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 83.29శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 49 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు.

వేంపల్లె..: వేంపల్లె మండలంలోని పలు జడ్పీ హైస్కూళ్లలో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. రామిరెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్‌లో జశ్వంత్‌రెడ్డి 592 మార్కులు సాధించారు. అలాగే వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జగదీష్ 580, శ్రావణ్‌కుమార్ 562, విష్ణువర్ధన్ 553 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అలాగే జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నస్రీన్ 569మార్కులు అత్యధికంగా వచ్చాయని హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Rajampeta branch issues the following notice to the general public. My client intend to grant loan to **Smt. Poli Rama Devi** W/o **P. Venkata Ramana** resident at D.no. 879, Poli Village Mazara and Chinnaahganpalli Village, Rajampeta Mandal Annamaiah dt. by mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 7days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE OF THE PROPERTY** : Residential building situated kadapa Dist. Kadapa Urban, Sub dist. kadapa Municipal Corporation area and Chinna Chowk, harijanawada, Chinnachowk Village fields for the door no. 1/100-1, corporation D.No. 36/100-1 for the assessment no. 1013026575 and d.No. 1/103, Corporation D.No. 36/100, for the assessment no. 1013026608, RCC Building and Tiled Vasara and vacant site to an extent of 107.88 Sq. yards in Sy.No. 186 of Chinnachowk village fields **BOUND -ARIES** : EAST : Site of Narasimhulu and Narayana, WEST: Road, NORTH:Delapetdated house of N. Chinna Subbaiah, SOUTH: Road and Nakkala Kadapanna Site.

Yours faithfully

SHAIK KHAJA MOHIDDIN

M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram City Union Finance Limited, Kadapa-II, Branch issues the following notice to the general public. My client intend to grant loan to Sri, Akkireddy Naga Madhava, S/o, Sri, A.Venkata Rao, R/o, 8/696, Gandhi Road, Proddatur town, and Mandal, Y.S.R Kadapa Dist., by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if anyone has any claims, objections, charges or mortgages, sale agreements, court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice, otherwise matter objections will not bind on my client in this regard. **SCHEDULE OF THE PROPERTY** : The property which is going to be mortgaged to the company is Residentional vacant land situated in Kadapa District, Kadapa rural Sub District, Pendimarri, Mandal, Rampatadu, village panchayat, and village fields, situated at Sree Lakshmi Venkates-wara, Mega town ship, in plot no. 204, in Circer punji D. No.123/2, to an extent of Ac.0.09 cents and 035 Sq links, out of Ac.2.75 cents, in this out of Ac.5.52 cents. **BOUND -ARIES** : EAST : Land of Plot no.205, WEST: Land of plot no.203, NORTH:60 feet wide rasta, SOUTH: Land of plot nos. 217, and 218.

Yours faithfully

SHAIK KHAJA MOHIDDIN

M.A. M.Phil. BL., Advocate & Notary

ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ



మంచి ప్రతిభ కనబరిచి మార్కులు సాధించిన విద్యార్థులతో వేంపల్లె ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలోని ఉషాకిరణ్ హైస్కూల్ విద్యార్థులు పదిలో ప్రతిభ చూపారు. పూనేటి తేజేష్ 593, గజ్జల హర్షిణి 592, అనూష్ వర్ధన్ 591, లోకేష్ 589, స్నేహిత 587, కేశవనంద్ 584, బృంద, ముఖేష్‌కుమార్ 579 మార్కులు సాధించారని కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి తెలిపారు. మంచి మార్కులు సాధించిన ఆ విద్యార్థులను అభినందించారు. మెమెంటోలు ప్రధానం చేశారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

చక్రాయపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): చక్రాయపేట పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎస్పీ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం బదిలీ అయిన ఎస్ఐ కృష్ణయ్య మంచి సేవలు చేశారని ఎస్పీ కొనియాడారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి

లింగాల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. లింగాల పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఎస్ఐ మధుసూదన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలి

కడప రూరల్ ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి) : ఖైదీలు సత్ ప్రవర్తనతో శిక్షా కాలాన్ని పూర్తి చేయాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫకృద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పురుషుల, మహిళల సెంట్రల్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉచిత న్యాయసహాయం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 గురించి తెలియజేశారు. హైకోర్టు దోషిగా నిర్ధారించినప్పటికీ, ఖైదీ ఇంకా భారత సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయని విషయం, శిక్ష నుంచి ఉపశమనం పొందేందుకు అర్హత ఉన్న ఖైదీలను గుర్తించడం తదితర అంశాలను వివరించారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

వల్లూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అర్హులైన ఎస్సీలు 2025-26 సంవత్సరానికి రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 9 యూనిట్లు మంజూర య్యాయనిం అన్నారు. రుణాలు అందించడానికి మార్గదర్శకాలకనుగుణంగా ఏప్రిల్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయన్నారు. ఏపీజీబీ వల్లూరు 1 యూనిట్, కెనరా బ్యాంకు ఖాజీపేట 1యూనిట్, ఏజీబీవీ సెరికల్చర్1 యూనిట్, ఏపీజీబీవల్లూరు, కెనరాబ్యాంకు ఖాజీపేట, స్టేట్‌బ్యాంకు 3 యూనిట్లు (ఆటో త్రీవీలర్), ఏపీజీబీ పెద్దచెప్పలి 1 యూనిట్, ప్యాసింజరు కారు ఒ క యూనిట్ వల్లూరు, గూడ్సుటాక్ ఒక యూనిట్ కెనరా బ్యాంకు ఖాజీపేట వెరశి మొత్తం 9 యూనిట్లు ఉన్నాయ ప్రకటనలో తెలిపారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు

లింగాల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంఈఓ రామకృష్ణయ్య మాట్లాడుతూ మొత్తం 290 మంది పరీక్షలు రాయగా 237 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వెలిదండ్ల ఉన్నత పాఠశాలలో చదివిన అరుణకుమార్ 585 మార్కులు, పెద్దకుడాల ఉన్నత పాఠశాలలో చదివిన సుందరేశ్వర్ 579 మార్కులు సాధించారు. పెద్దకుడాల ఉన్నత పాఠశాల వందశాతం, పార్నపల్లె 78శాతం, లింగాల 88శాతం, వెలిదండ్ల 89శాతం, బోనాల 83శాతం, ఇప్పట్ల ప్రతిభ పాఠశాల 68శాతం ఫలితాలు సాధించాయి.

వేముల..: మండల కేంద్రమైన వేముల జడ్పీ హైస్కూల్‌లో జడ కార్తీక్ 590 మార్కులతో మొదటిస్థానాన్ని సాధించాడు. మండల ఫస్ట్ రావడంతో విద్యార్థి తల్లిదండ్రులు రవి,పుష్పావతి హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల్లో మార్పురావాలి



కమలాపురం రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : దొంగతనాల నిర్మూలనలో ప్రజల్లో మార్పు వచ్చి పోలీసులకు సహకరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ విద్యాసాగర్‌రావు అన్నారు. కమలాపురం సీఐ రోషన్ ఆధ్వర్యంలో కమలాపురం టౌన్, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా కొత్త ముఖాలు కనిపించి నప్పుడు, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కమలాపురం సీఐ 9121100529, ఎస్ఐ 9121100532కు ఫోను చేసి సమాచారం తెలిపితే పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'రసాయనాలతో పండ్లు మాగబెడితే 6 నెలలు జైలు'

కడప కలెక్టరేట్, ఏప్రిల్ 23,(ఆంధ్రజ్యోతి): మామిడి పండ్లను సాంప్రదాయ,సురక్ష విధానంలో మాత్రమే మాగ బెట్టి అమ్మకాలు జరుపుకోవాలని, రసాయనాలతో మాగబెట్టి అమ్మకాలు జరిపితే 6 నెలలు జైలు శిక్ష తప్పదని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హెచ్చరించారు. బుధవారం కలె క్టరేట్ లోని జేసీ చాంబరులో ఫుడ్ సేఫ్టీ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మహమ్మద్ షంషీర్‌ఖాన్, హరిత, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ చంద్ర శేఖర్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, డీపీవో రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చెప్పలి హేలాంబ (ఎల్లమ్మ) తిరుణాల

కమలాపురం రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామంలో వెలసిన చెప్పలి హేలాంబ (ఎల్లమ్మ) తిరుణాల గురువారం నుంచి నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ తోట రవీంద్ర తెలిపారు. బుధవారం చెప్పలమ్మ తిరునాల సందర్భంగా గోడపత్రాలను ఆలయ ఛైర్మన్ తోట రవీంద్ర, తోట వెంకటేశ్‌లు విడుదల చేశారు. ఈ నెల 24 నుంచి 29 వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



రిఫత్

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కడప నగరంలోని హజరత్ ఆయేషా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 98శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రెసిడెంట్ ఎస్.కె. కలీముద్దీన్ తెలిపారు. సలీమా రిఫత్ 586, షేక్ హసీనా తస్లి 576, బీఎస్ ఫాతిమా 576, షేక్ విద్య 576 సాధించారని తెలిపారు.



అభినందిస్తున్న కరస్పాండెంట్ శివతులశమ్మ

నాగార్జున పాఠశాల విజయఢంకా..: నగరం లోని నాగార్జున పాఠ శాలలో విద్యార్థులు విజ య ఢంకా మోగించా రని పాఠశాల కర స్పాం డెంట్ శివతులశమ్మ, డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం కృష్ణారెడ్డి తెలిపారు. నాగనవ్య 594, చరిష్మ 587, శృతినిత్యశ్రీ 582 మార్కులు సాధించారన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు

శ్రీభాష్యం ప్రభంజనం..: పదిలో శ్రీభాష్యం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ బి.నాగ సుబ్బారెడ్డి తెలిపారు. డి లక్ష్మి గణేష్ 593, 588 మార్కులతో బి.జాహ్నవి, ప్రతి ఇద్దరు విద్యార్థులలో ఒకరు 500మార్కులపైన సాధించినట్లు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ హరికృష్ణ

వికాస్ హైస్కూల్ విహారం...: పదిలో వికాస్ విద్యార్థులు వందశాత ఉత్తీర్ణతతో అత్యున్నత ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ హరికృష్ణ తెలిపారు. ప్రీతమ్ 592 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడని, 55 మంది విద్యార్థులకు గాను 26 మంది 550పైగా మార్కులు సాధించారన్నారు. ఇంతటి గొప్ప విజ యం సాధించి నందుకు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



అభినందిస్తున్న డైరెక్టర్ ఎస్. లక్షుమయ్య

సిద్ధార్థ పాఠశాల ప్రభంజనం..: పది పరీక్ష ఫలితాల్లో సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఎస్.మహమ్మద్ మజారుద్దీన్ 582, సుమయ బేగం 575మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను కళాశాల పాఠశాల యాజమాన్యం అభినందించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు

న్యూ హోరైజన్ స్కూల్ ప్రతిభ..: పది ఫలితాలలో న్యూ హోరైజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని కరస్పాండెంట్ టి.రమేష్‌రెడ్డి తెలిపారు. రోషిణి జియ 590, సమీహ 586, సాదియ 584 మార్కులు సాధించారన్నారు. 47 మంది విద్యార్థులకు గాను 23 విద్యార్థులకు 500మార్కులు, 44 మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత అయ్యారని చెప్పారు.

రెండు టిప్పర్లు సీజ్

పెండ్లిమర్రి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని ఎగువచెరువు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్సై మధుసూదనరెడ్డి తెలిపారు.ఆ టిప్పర్లను రెవెన్యూ అధికారులకు అప్పచెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందు బాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం: సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప. Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు : 9985921375 కోడూరు : 9985411193

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కడప - C.O.: 99854 04960
పులివెందుల - S.R.: 95812 61647
D.C.M.: 99854 11184

ఉగ్రవాదం నశించాలి

● పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



జమ్మలమడుగులో కొవ్వొత్తులతో ర్యాలీ

జమ్మలమడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ కార్యాలయం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులతో ర్యాలీగా పాత బస్టాండు, గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉగ్రవాదం నశించాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, చౌడంజొల్లు కొండయ్య, దండే శేషారెడ్డి, శిలివేరి వెంకటేశ్వర్లు, గుర్రం ప్రతాప్‌రెడ్డి, వేపరాల కుమార్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను శిక్షించాలి

ముద్దనూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం ఎన్డీఏ కూటమి నాయకులు జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా పాత బస్టాండులో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నినాదాలు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేంద్రనాథరెడ్డి,వెంకటేశ్వర్లరెడ్డి,దానంబాబు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

పోరుమామిళ్ల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. 26మంది పర్యాటకులను దారుణంగా కాల్చిచంపడం అమానవీయ చర్యగా పేర్కొన్నారు. ఈదుశ్చర్యపై విచారం వ్యక్తం చేశారు. దేశమంతా ఒక్కటై ఉక్కుపిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించాలన్నారు. అలాగే పోరుమామిళ్లలో బీజేపీ నాయకులు నాగేంద్ర, పల్లెంశెట్టి పండరి, వంకదారి జయరాం, జనసేన నాయకులు నగరి రమణయ్య, రామాయణం రామ్మోహన్, వెంకటసుబ్బయ్య తదితరులు అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

ఉగ్ర దాడి సిగ్గుమాలిన చర్య

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అమాయక ప్రజలను చంపడం సిగ్గుమాలిన చర్య అని ఎన్డీయే కూటమి మండల ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పహల్గాంలో జరిగిన దాడులను కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

కొండాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) పహల్లామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం సాయంత్రం కూటమి మండల నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ దాడి పిరికిపందచర్య అని, దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


ముద్దనూరులో..

ముష్కరుల దాడి హేయం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): కాశ్మీర్ లోని పెహల్‌గామ్‌లో హిందువులపై ముష్కరులు జరిపిన దారుణ మారణకాండ హేయమైనదని ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ముష్కరులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాద భూతాన్ని దేశం నుండి తరిమేయాలని డిమాండ్ చేశారు.

ఉగ్రమూకల చర్యలు దుర్మార్గం

కలసపాడు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పర్యాటకులపై ఉగ్రమూకల చర్యలు దుర్మార్గమని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలసపాడులో విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతమైన భారతదేశంలో ఉగ్రవాదులను ఏరిపాయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న పుల్లప్పనాయుడు, దిలీప్‌కుమార్, అధ్యాపక బృందం



పది ఫలితాల్లో వెంగమాంబ విద్యార్థుల ప్రతిభ

పోరుమామిళ్ల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వెంగమాంబ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ తెలిపారు. హేమంత్‌రెడ్డి 592 మార్కులు, డీవీవీ కిరణ్ 583, శంకర్ 583, షేక్ మహ్మద్ ఆలీ 582, బి.పావని 581, ఎం.నరేశ్‌కుమార్ 581 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ పుల్లప్పనాయుడు అభినందించారు.

వైష్ణవి స్కూలు విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

పోరుమామిళ్ల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షల్లో వైష్ణవి ఇంగ్లీషు మీడయం హైస్కూలు నుండి 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ రామక్రిష్ణ తెలిపారు. చంద్రనాగవంశీ 594, మహిమ్ 593, మహేశ్వర్‌రెడ్డి 592, కారుణ్య 591, చంద్ర వర్షిత 590 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.

పది ఫలితాల్లో స్కాలర్స్ విద్యార్థుల విజృంభన


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్కాలర్‌హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్ బాలసుబ్బారెడ్డి తెలిపారు. ప్రణతి 595 మార్కులు సాధించగా వైష్ణవిప్రదాన్ 586, లోక్‌నాథ్ 522, లాస్య 581, కార్తికేయరెడ్డి 577, కావ్యసుధ, నవీన్‌కుమార్‌రెడ్డి 573, చౌడయ్య 570 మార్కులు సాధించినట్లు తెలిపారు. 13 మంది విద్యార్థులు 550కిపైగా, 22 మంది విద్యార్థులకు 500కుపైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్, హెచ్ఎం రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి జగన్నాథరెడ్డి, రాధా, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీచైతన్య హైస్కూలు విద్యార్థుల సంచలనం

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సంచలనం సృష్టించారని ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు. ముగ్గురు విద్యార్థులు 596 మార్కులు సాధించగా 595కు నలుగురు విద్యార్థులు, 590 మార్కులు 37 మంది, 585 పైగా 75 మంది, 575పైగా 37 మంది, 550కిపైగా 258, 500కుపైగా మార్కులను 401 మంది సాధించారని తెలిపారు. విద్యార్థులను ఏజీఎం, కోఆర్డినేటర్ మురళీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ రహమతుల్లా, వినోద్‌కుమార్, హైందవి, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రేపటి నుంచి అక్కదేవతల తిరునాళ్లు

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పలూరులో అక్కదేవతల తిరునాళ్లు ఈనెల 25 నుంచి జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25న కుంకుమార్చన, 26న కోలాటం, చెక్కభజన, గ్రామోత్సవం, 27న బోనాలు, వృషభరాజముల బండలాగుడు పోటీలు ఉంటాయని తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, బద్వేలు
I.A. No. 267/2024 in O.S. No. 115/2023
చెంచు ఓబుగాండ్ల సుందరయ్య తండ్రి ఓబయ్య మరియు 3 Others - పిటీషనర్స్ / వాదులు
వర్సెస్
ఎ. ఓబయ్య మరియు 8 Others - ప్రతివాదులు
The Manager, అగ్రిగోల్డ్ ఆఫీస్, డి.నెం. 12-644, కొత్త వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడపజిల్లా - రెస్పాండెంట్/ Proposed Defendant No. 11
నోటీసు
వాదులు పై నెంబరు దావాను భాగ పరిష్కారముల కొరకు దావా దాఖలు చేసి ఉన్నారు. మరియు IA No. 267/2024 గల పిటిషన్‌ను నీపైన విన్న పై నెంబరు దావాలో అదనపు ప్రతివాది నెం. 11గా చేర్చుటకు U/O 1 R10 CPc R/W Rule 26 CRP పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున నీవు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 29-4-2025 ఉదయం 10.30 రాజశ్రీ కోర్టు నందు నేరుగా కాని వకీలుద్వారా కాని హాజరు కావలెను. లేని యెడల పై నెంబరు పిటిషన్‌ను రాజశ్రీ కోర్టువారు నీకు పరోక్షంగా తీర్మానించబడును.
ఇవ్వబడిన తేదీ: 23-04-2025 By order of the Hon'ble Court
ఎం. గురుస్వామి, న్యాయవాది, అనంతపురం
టి. యోగేష్, న్యాయవాది, బద్వేలు టౌన్


సింధూజ అయేషా లక్ష్మి

జీవన జ్యోతి హైస్కూలు విద్యార్థుల సంచలనం


సాయిసుదీక్ష

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి ఫలితాల్లో జీవనజ్యోతి హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. భవిష్యారెడ్డి 594, వెంకటసింధూజ 590, సాయిసుదీక్ష, కిశోర్ 584, లక్ష్మి, ఆయేషా 582 మార్కులు సాధించారు. 500కుపైగా మార్కులను 124 మంది విద్యార్థులు సాధించారు.

సరోజిని హైస్కూలు విద్యార్థుల ప్రతిభ


సరోజిని

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వసంతపేటకు చెందిన సరోజిని హైస్కూలు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ తెలిపారు. తోరణి సుమ 578 మార్కులు సాధించగా 19 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారని తెలిపారు.

రవీంద్ర హైస్కూలు విద్యార్థుల ఉత్తమ ఫలితాలు


లక్ష్మీప్రసన్న

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మిట్టమడి వీధికి చెందిన రవీంద్ర హైస్కూలు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు పాఠశాల వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. లక్ష్మిప్రసన్న, స్నేహ 589 మార్కులు, హరిణి 584, కార్తికేయ, సుజిత 583 మార్కులు సాధించారు. 500కుపైగా మార్కులను 40 మంది సాధించగా 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఆదిత్య హైస్కూలు విజయకేతనం


ఎ.మస్తాన్‌బీ

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆదిత్య హైస్కూలుకు చెందిన ఆలమూరు మస్తాన్‌బీ 590 మార్కులు సాధించి ప్రతిభ కనపరిచినట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని, ఆ విద్యార్థులను కరస్పాండెంట్ మోహన్‌రావు, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం


వెంకట లావణ్య

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గీతాంజలి హైస్కూలు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి తెలిపారు. మోపూరు వెంకట లావణ్య 591 మార్కులు సాధించగా పాఠశాలలో 17 మంది 500కుపైగా మార్కులు సాధించారని తెలిపారు.

నారాయణ హైస్కూలు విద్యార్థుల హవా


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): నారాయణ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సంచలనం సృష్టించారని ఆ పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్ తెలిపారు. నవ్యశ్రీ, మహలక్ష్మి 594 మార్కులు సాధించగా స్నేహాల్‌రెడ్డి, చక్రధర్, వెంకటపవిత్ర, రష్మిక, మహేశ్వరి, లాస్యప్రియ, ఫర్హానా, మణిదీప్ 592, 591, 590 మార్కులతో ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. విద్యార్థులను ఏజీఎం, క్లస్టర్ ప్రిన్సిపాల్ శివ, ప్రిన్సిపాల్స్ హుస్సేన్, భాను, ఉపాధ్యాయులు అభినందించారు.

